క్లుప్తంగా

నివాళులు



ఖలీల్‌వాడి: కామ్రేడ్ గిరిప్రసాద్ 26వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళుర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, ఖమ్మం శాసనసభ్యులుగా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యులుగా ప్రజా సమస్యలపై గొంతెత్తిన నాయకుడు గిరి ప్రసాద్ అని కొనియాడారు. నాయకులు రంజిత్, రఘురాం, రమేష్, ఆనంద్ పాల్గొన్నారు.

మజ్జిగ, తాగు నీరు పంపిణీ

నిజామాబాద్ సిటీ: మంచాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని దత్తాత్రేయ ఆలయంలో ఉచిత మంచి నీరు, మజ్జిగ పంపిణీ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ గుప్తా మాట్లాడుతూ..ఎండ లు తీవ్రంగా ఉండటంతో ట్రస్టు ద్వారా మంచినీళ్లు,మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ట్రస్ట్ సభ్యులు మంచాల లక్ష్మి,భక్తులు పాల్గొన్నారు.

రాయితీపై జీలుగ విత్తనాలు..



జక్రాన్‌పల్లి: కొలిప్యాక్ సొసైటీలో జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ కుంచాల విమల రాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ తిరుపతి రెడ్డి, ఏవో దేవిక, సొసైటీ సీఈవో దయాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ కాపీల అందజేత



జక్రాన్‌పల్లి: పుప్పాలపల్లిలో పలు అభివృద్ధి పనులకు రూ.14లక్షల ప్రొసీడింగ్ కాపీలను టీఎస్ఆర్టీసీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అందజేశారు. పుప్పాలపల్లిలో కల్యాణ మండపానికి రూ.6 లక్షలు, బెస్త సంఘానికి రూ.4 లక్షలు, పద్మశాలి సంఘానికి రూ.4 లక్షలకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను పెద్దలకు అందజేశారు. సర్పంచ్ దావుల పోసాని సంతోష్, ఎంపీటీసీ అంకం లక్ష్మీ ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

జోన్-5 జవాన్‌పై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌నాగారం: నగరంలోని శానిటేషన్ విభాగంలో అర్సపల్లి జోన్-5లో విధులు నిర్వహిస్తున్న జవాన్ వెంకటస్వామిపై చర్యలు తీసుకోవాలని లేకుంటే రెండు రోజుల్లో నిరసనలు ప్రారంభిస్తామని నగర శానిటేషన్ ఔట్‌సోర్సింగ్ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భూపతి, కార్యదర్శి ఏకానాథ్‌లు బుధవారం డిమాండ్ చేశారు. ఆ జవాన్ ఆటోడ్రైవర్ దిలీప్‌ను, కార్మికులను అసభ్యపదజాలంతో దూషించడంతో ఈ నెల 19న డీఆర్‌సీ ఎదుట నిరసన చేశామన్నారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌కు చెప్పినా పట్టించుకోకుండా డ్రైవర్లను బెదరించడం సరికాదన్నారు.

మున్సిపల్ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించండి



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రగతి పనులను చేపట్టి పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు తక్షణమే బిల్లులు చెల్లించాలని బోధ న్ మున్సిపల్ కాంట్రాక్టర్స్ సంఘం అధ్యక్షులు ఉదయ్ భాస్కర్ రావు డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బోధన్ మున్సి పల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పట్టణ ప్రగతిలో భాగంగా కాంట్రాక్టు పద్ధతిన పనులు పూర్తి చేసి 2 ఏళ్లు అవుతోందని, అప్పటి నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నె లల నుంచి గ్రాంట్ రిలీజ్ కావడం లేదని, అప్పులు తీసుకొచ్చి పనులు పూర్తి చేసి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్న కాంట్రాక్టర్ల ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు.

ఊపందుకున్న అభివృద్ధి పనులు

- విలీన గ్రామమైన ముబారక్‌నగర్‌కు రూ.6.56 కోట్ల నిధులు మంజూరు
- తీరనున్న సమస్యలు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ముబారక్‌నగర్‌లో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఒకప్పుడు గ్రామ పంచాయతీగా ఉన్న ముబారక్‌నగర్‌కు నిధులు అంతంత మాత్రమే వచ్చేవి. గత ఎన్నికల్లో ఈ ముబారక్‌నగర్‌ను నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేశారు. విలీన గ్రామాల అభివృద్ధికి మంజూరు చేసిన నిధులలో ముబారక్‌నగర్‌కు రూ.6 కోట్ల 56 లక్షలు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో గ్రామంలో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలు ఇప్పుడు తీరుతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంజూరైన నిధులతో గ్రామంలో సీసీరోడ్లు, సీసీ డ్రైనేజీలు, కమ్యూనిటీ హాళ్లు, వైకుంఠధామం, కల్వర్టుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ముబారక్‌నగర్‌లో మూడు సంవత్సరాలుగా అనేక కాలనీలు వెలుస్తున్నాయి. కొత్తగా వెలుస్తున్న కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించవలసి ఉంది. ఇటీవల రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ముబారక్‌నగర్‌లో పర్యటించి జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.

కొత్త కాలనీవాసుల వినతులు..

ముబారక్‌నగర్‌లో కొత్తగా వెలుస్తున్న కాలనీలో సరైన రోడ్లు, డ్రైనేజీలు లేకపోవటంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని, మా కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. రానున్నది వర్షా కాలం కాబట్టి రోడ్లుపై ఉన్న గుంతలను సరిచేయాలని, నీరు నిల్వ ఉండకుండా కచ్చా డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు.





ముబారక్‌నగర్‌లో వేసిన సీసీ రోడ్లు, డ్రెయినేజీలు

అడిగిన పనులు చేస్తున్నాం



మంజూరైె నిధులతో గ్రామంలో(18వ డివిజన్) ప్రజలు అడిగిన పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఏళ్ల తరబడి జరుగని అభివృద్ధి పనులు ఈ నిధులతో చేపట్టాం. ప్రస్తుతం గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి.

– యమున, స్థానిక కార్పొరేటర్

ఇబ్బందులు తొలగిపోతున్నాయి



గ్రామంలో రోడ్లు, డ్రైనేజీల సమస్యలు తీవ్రంగా ఉండేవి. విలీన గ్రామాలకు ఇచ్చే నిధులతో గ్రామంలో ఇప్పుడు రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నారు. దాంతో సమస్యలు తొలగిపోతున్నాయి. అన్ని కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి.

– మహేష్, స్థానికుడు, ముబారక్‌నగర్

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

నిజామాబాద్ డీఎల్‌పీవో నాగరాజు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): గ్రామాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మేరకు అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దాలని నిజామాబాద్ డీఎల్‌పీవో నాగరాజు సూచించారు. బుధవారం న్యాల్‌కల్‌లో డంపింగ్ యార్డ్, కంపోస్ట్ షెడ్‌ను పరిశీలించారు. అదేవిధంగా ఇంకుడు గుంత నిర్మాణానికి భూమిపూజ చేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ఇంటింటికి చెత్త సేకరణ చేపట్టాలని తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ గంగాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్, సిబ్బంది ఉన్నారు.



సబ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో నాగరాజు

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

ఖలీల్‌వాడి: తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం జిల్లాకు కొత్తగా వచ్చిన ఐసీడీఎస్ పీడీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. జిల్లాలో అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. బియ్యం, గుడ్లు, పప్పులు, నూనె అంగన్‌వాడీ కేంద్రాలకు సకాలంలో చేర్చకపోవటంతో లబ్ధిదారులకు అందించలేకపోతున్నామని పీడీ దృష్టికి తెచ్చారు. రోజువారి పని ఒత్తిడి ఉండటంతో పాటు ప్రభుత్వం బీఎల్‌వో డ్యూటీలను వేయటం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించటానికి తన వంతు సహాయం చేస్తానని పీడీ యూనియన్ నాయకులతో చెప్పారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా అధ్యక్షులు దేవగంగు, జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఐసీడీఎస్ పీడీని సన్మానిస్తున్న అంగన్‌వాడీలు

టీబీ బాధితులతో వాల్ పెయింటింగ్

నిజామాబాద్ సిటీ: టీబీ బాధితులతో తాము ఒంటరి అన్న భావన రావద్దన్న ఉద్దేశంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఓ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించింది. కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి నెలా 24న నిక్షయ్ దివస్ అనే కార్యక్రమాన్ని చేపడుతోంది. ఇందులో భాగంగా టీబీ రోగులలో భరోసా కల్పించేందుకు బుధవారం జిల్లా కేంద్రంలోని అర్సపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రంలో టీబీ బాధితులతో వాల్ పెయింటింగ్ వేయించి ఆ బొమ్మలలో రంగులు నింపించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ సుదర్శనం మాట్లాడుతూ..టీబీ మందులు వాడుతున్న వారు ఇతరులకు ఈ వ్యాధి వ్యాపించకుండా జాగ్రత్త పడేలా చూడటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. 15 మంది టీబీ రోగులు కలిసి ఈ పెయింటింగ్‌ని విజయవంతంగా పూర్తి చేసారని వైద్య అధికారి తెలిపారు. అర్సపల్లి మెడికల్ ఆఫీసర్ మధుసూదన్, జిల్లా టీబీ కోఆర్డినేటర్ రవిగౌడ్, హెచ్ఈవో ముక్తార్ హుస్సేన్, కమ్యూనిటీ ఆఫీసర్ వెంకటేష్, హెల్త్ ఎడ్యుకేటర్ మధుకర్, తదితరులు పాల్గొన్నారు.



పెయింటింగ్ వేస్తున్న టీబీ బాధితులు

ముగిసిన గడువు

- హైమదీ బజార్‌లో 150 దుకాణాలకు అతి తక్కువ అద్దె చెల్లింపు
- రూ.40 లక్షల బకాయిలు పెండింగ్

నిజామాబాద్‌నాగారం: నగరంలోనే అతి పెద్ద మార్కెట్ హైమదీ బజార్. కూరగాయలు, పండ్లు, మటన్, చికెన్, బీఫ్, పప్పులు, నూనెలు ఇలా అన్ని రకాలు హైమాదీబజార్‌లో లభిస్తాయి. ఈ మార్కెట్‌కు ఏళ్ల చరిత్ర ఉంది. సుమారు 150 దుకాణాలు ఉన్న ఈ సముదాయంలో అద్దె చెల్లింపులో.. మూడు అడుగుల ముందుకు... ఆరడుగుల వెనక్కి అన్నట్లు తయారైంది. గడువు ఎప్పుడో ముగిసినా ఖాళీ చేయకుండా కాలం వెళ్లదీస్తున్నారు. అంతా బినామీలే వ్యాపారాలు చేసుకుంటున్నారు.. అద్దె వసూళ్ల కార్పొరేషన్‌కు కాకుండా ఓ మాజీ ప్రజాప్రతినిధి భర్త కనుసన్నల్లోనే జరుగుతున్నాయి. ఆ వైపు మున్సిపల్ అధికారులు వెళ్లాలంటే జంకుతున్న పరిస్థితులున్నాయి.

ఇదీ పరిస్థితి..

నిజామాబాద్ నగరంలో హైమదీబజార్ మార్కెట్ సముదాయంలో సుమారు 150 దుకాణాలు ఉన్నాయి. వ్యాపారాలు చేసుకోవడానికి 33 ఏళ్ల అగ్రిమెంట్‌తో మున్సిపాలిటీ, దుకాణాదారులకు కేటాయించింది. వీటి అద్దె కేవలం రూ. 1500 నుంచి రూ.2వేల లోపు మాత్రమే ఉంది. సుమారు 40 వరకు దుకాణాలు సక్రమంగా అద్దె చెల్లించడం లేదు. మరో 30 పైగా దుకాణాలు అప్పుడప్పుడు అద్దె చెల్లిస్తున్నారని అధికారులు అంటున్నారు. సక్రమంగా అద్దె చెల్లిస్తే నెలకు రూ.4లక్షల ఆదాయం ఈ ఒక్క మార్కెట్ నుంచే రావాల్సి ఉన్నా కేవలం రూ. లక్ష మాత్రమే అద్దె వస్తోంది. ఇలా ఏళ్ల తరబడిగా బకాయిలు సుమారుగా రూ.40 లక్షల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. దుకాణాల గడువు ముగిసి 6 ఏళ్లు గడిచాయి. దుకాణాలు ఖాళీ చేయాలని 2016లో మున్సిపల్ రెవెన్యూ అధికారులు వెళ్లితే మార్కెట్‌లో వ్యాపారం చేసుకునే దుకాణదారులు అడ్డుకున్నారు. ఈవిషయంలో అధికారులు, వ్యాపారులకు పలుమార్లు గొడవలు అయ్యాయి. చివరకు 2018లో దుకాణాదారులు కోర్టుకు వెళ్లడంతో స్టే ఇచ్చారు. మున్సిపల్ అధికారులు సైతం స్టే వేకెట్ చేయాలని 6 నెలలుగా ప్రయత్నిస్తున్నారు.



హైమ దీబజార్ మార్కెట్

అద్దె వసూళ్లకు నోటీసులు ఇచ్చాం

అద్దె చెల్లించాలని దుకాణదారులకు చాలా సార్లు నోటీసులు ఇచ్చాం. కోర్టులో ఉండడంతో ఆలస్యం అవుతుంది. మొండిబకాయిలు రూ.40 లక్షల వరకు ఉన్నాయి. అద్దె వసూలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. మున్సిపల్‌కు సక్రమంగా అద్దె చెల్లించాలని ఇప్పటికే చాలా సార్లు కోరాం.

– నరేందర్, ఆర్‌ఐ

సమాచారం..

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని 16 గ్రామాలకు చెందిన 83 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పంపిణీ చేయనున్నారు. లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని తహసీల్దార్ లత పేర్కొన్నారు. అలాగే సీఎంఆర్ఎఫ్ చెక్కులనూ పంపిణీ చేయనున్నారు.

స్వర్ణామృత ప్రాశన మందు..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నర్సింగ్‌పల్లిలో గల ఇందూరు తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం స్వర్ణామృత ప్రాశన మందు పంపిణీ చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త నర్సింహారెడ్డి బుధవారం తెలిపారు. 0 నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు మందును ఉచితంగా అందజేస్తామన్నారు. ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

ఎంపీ దిష్టిబొమ్మ దహనం



ఖలీల్‌వాడి: ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశలత ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. మహిళా రెజ్లింగ్ క్రీడాకారులకు మద్దతుగా నిజామాబాద్ జిల్లాలో ఆమె మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మహిళలపై విపరీతమైన హింస పెరిగిందని, మహిళలపై హత్యలు అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. దేశానికి పథకాలు సాధించి పెట్టిన రెజ్లింగ్ క్రీడాకారులకే రక్షణ లేకపోతే మామూలు మహిళలకు ఏ రకంగా ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందో మనం అర్థం చేసుకోవచ్చునన్నారు. బ్రిజ్‌భూషణ్‌ను అరెస్ట్ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నాయకులు బెజ్జిగం సుజాత, అనిత, కటారి లావణ్య తదితరులున్నారు.

ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాల ఏర్పాటు



నిజామాబాద్‌నాగారం: నగరంలో ఆర్‌ఆర్‌ఆర్(రెడ్యూస్, రియూజ్, రీసైకిల్) కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం నగరంలోని ఆయా జోన్ల పరిధిలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద ప్రత్యేకంగా ప్రతిజ్ఞలు చేశారు. పాత వస్తువుల సేకరణ కోసం ఏర్పాటు చేసినట్లు సానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు నటరాజ్‌గౌడ్, ప్రశాంత్‌లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా పాత వస్తువులను వచ్చే నెల 5 లోపు ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాల్లో వేయాలన్నారు. ఇందులో స్థానిక కార్పొరేటర్ ఉమారాణి, ప్రజలు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుతో మంచి లాభాలు



అవగాహన కల్పిస్తున్న అధికారి రోహిత్

డొంకేశ్వర్(ఆర్మూర్): ఆయిల్‌పాం తోటను సాగు చేయడం వల్ల రైతులకు మంచి లాభాలు వస్తాయని ఉద్యాన శాఖ క్లస్టర్ ఆఫీసర్ రోహిత్ అన్నారు. బుధవారం నికాల్‌పూర్‌లో రైతులకు ఆయిల్‌పాం సాగుపై అవగాహన కల్పించారు. ఆయిల్‌పాం మొక్కలను ప్రభుత్వంపై సబ్సిడీపై అందజేస్తుందని, బిందుసేద్యానికి కూడా రాయితీ ఉందన్నారు. నాలుగేళ్లలో పంట చేతికి వస్తుందని, దీనికి మార్కెట్‌లో మంచి ధర లభిస్తుందన్నారు. రైతులు లాభదాయకమైన ఆయిల్‌పాం సాగు వైపు మళ్లాలని కోరారు. ఏఈవో నరేశ్ పాల్గొన్నారు.

కార్యకర్తలు నిబద్ధతతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

- ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్
- రూరల్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో వ్యాఖ్యలు

నిజామాబాద్ సిటీ: బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు నిబద్ధతతో పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బుధవారం నిజామాబాద్ నగర శివారు అర్సపల్లి పవార్ గార్డెన్‌లో నిజామాబాద్ రూ రల్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ ..సీఎం కేసీఆర్ సహకారంతో ప్రతి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతుంటే వీటిపై ప్రతిపక్షాలు బీజేపీ, కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రతి కార్యకర్త తిప్పి కొట్టాలన్నారు. మతం పేరుతో విద్వేషాలు చేస్తున్న బీజేపీని ముఖ్యంగా ఎండగట్టాలని చెప్పారు.జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు మాట్లాడుతూ.. పార్టీకి కార్యకర్తలే పునాదులని, భవిష్యత్‌లో మీరు నాయకులు అవుతారని, అందుకు మీ పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ మాట్లాడుతూ.. వచ్చేది ఎన్నికల సంవత్సరమని, పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా పనిచేయాలని సూచించారు. ఐడీసీఎంఎస్ ఉమ్మడి జిల్లాల చైర్మన్ సాంబారి మోహన్, జెడ్పీటీసీ సుమలత, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తల గైర్హాజరుపై బాజిరెడ్డి గోవర్ధన్ క్లాస్ తీసుకున్నారు.

రూ.162 కోట్లతో ఆలయాల అభివృద్ధి



జక్రాన్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎండోమెంట్ నిధులు రూ.162 కోట్ల వ్యయంతో ఆలయాలను అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. బుధవారం కేశ్‌పల్లిలో రూ.17లక్షలతో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ ఆలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.5 లక్షలతో ఆలయ ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెద్దమ్మ తల్లి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని తెలిపారు. కేశ్‌పల్లికి పెద్ద దిక్కు అయిన గ్రామ వాస్తవ్యులు మాజీ ఎంపీ గడ్డం గంగారెడ్డి, ఆయన కుమారుడు గడ్డం ఆనంద్‌రెడ్డి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. వారు లేకపోయినా కేశ్‌పల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ కుంచాల విమల రాజు, జెడ్పీటీసీ సభ్యురాలు తనుజా శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నట్ట బోజన్న, సర్పంచ్‌లు మహేశ్వర్, పుప్పాల శ్రీనివాస్, లత దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

‘అనుమానం’పై అవగాహన కల్పించే కరపత్రాల విడుదల

నిజామాబాద్ సిటీ: ప్రపంచ అనుమాన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఖలీల్‌వాడి ఇందూర్ న్యూరో సైకియాట్రిక్ ఆస్పత్రిలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం అనుమానానికి సంబంధించిన అవగాహన చికిత్స మార్గాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు సతీష్ సాహు మాట్లాడుతూ.. ప్రస్తుతం అనుమానానికి సంబంధించి అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వీటిని ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం క్లబ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశాల్ ఆకుల మాట్లాడుతూ.. అనుమానం అనేది కౌమార దశ నుంచి మగ ఆడ అనే తేడా లేకుండా రోజువారి జీవనశైలిలో మార్పుల వల్ల వస్తుందని, తక్షణ చికిత్సతో జీవితాన్ని ఆనందంగా మలుచుకోవచ్చని అన్నారు.



కరపత్రాలతో రోటరీ క్లబ్ సభ్యులు, వైద్యులు

శుభాకాంక్షలు



సుభాష్‌నగర్: సివిల్స్ సర్వీస్‌లో 200వ ర్యాంకు సాధించిన జిల్లాలోని బోధన్‌కు చెందిన మహేష్, 630 ర్యాంకు సాధించిన డాక్టర్ దీప్తి చౌహాన్‌కు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. వారు భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,600	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	57,720		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	క్యాప్సికం	30	50
బెండకాయ	15	30	గాజరుగడ్డ	35	50
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	50	70
దొండకాయ	15	30	దోసకాయ	20	40
బీర్నీసుకాయ	85	100	ఆలుగడ్డ	18	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	15	30
వంకాయ	30	50	గోబిపువ్వు	30	50
పాలకూర	50	70	బీట్‌రూట్	20	40
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	45	70
కొత్తిమీర	45	60	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ది కేరళ స్టోరీ (తెలుగు) 10.40, 10.35 బిచ్చగాడు2 - 1.25, 7.40 అన్నీ మంచి శకునములే - 4.30
స్క్రీన్-2	ఫాస్ట్ ఎక్స్(తెలుగు-3డీ) 10.50 కస్టడీ - 1.35,10.35 ; సింహాద్రి - 4.30 అన్నీ మంచి శకునములే-7.40
స్క్రీన్-3	ది కేరళ స్టోరీ (తెలుగు) 1.30, 4.30, 7.35 ; ఫాస్ట్ ఎక్స్(తెలుగు-3డీ) 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫాస్ట్ ఎక్స్ (ఇంగ్లీష్- 3డీ) 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	ఫాస్ట్ ఎక్స్ (తెలుగు) 9.15, 12.15 గార్డియన్స్ ఆఫ్ (ఇంగ్లీష్-3డీ) 3.15 సింహాద్రి - 6.30 ది కేరళ స్టోరీ(హిందీ)-9.45
స్క్రీన్-3	ది కేరళ స్టోరీ (తెలుగు) 10.00, 7.10 ది కేరళ స్టోరీ (హిందీ) 1.00 బిచ్చగాడు2 - 4.00, 10.15
స్క్రీన్-4	కస్టడీ -12.25, 6.50 అన్నీ మంచి శకునములే - 3.35, 10.00
దేవి	బిచ్చగాడు2
నటరాజ్	ఫాస్ట్ ఎక్స్ (తెలుగు)
లలితామహల్	సింహాద్రి
విజయ్	విరూపాక్ష